

కాసిపేట గేట్ మీటింగ్‌కు తరలివచ్చిన సింగరేణి కార్మికులు



జైనూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెంచికల్‌పేట్ : గెర్రెలో చిన్నారికి స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# ఊరూరా బీఆర్‌ఎస్

## జోరుగా శ్రేణుల ప్రచారం

- ర్యాలీలతో హోరెత్తిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- పలుచోట్ల భారీగా చేరికలు

**ఊరూరా బీఆర్‌ఎస్ ప్రచారం** ఊపందుకున్నది. కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాలు చేతబూని ర్యాలీలు తీస్తూ హోరెత్తిస్తున్నారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే.. అండగా ఉంటానంటూ అభయమిస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనప్ప, ఆసిఫాబాద్‌లో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య, మంచిర్యాలలో దివాకర్‌రావు, చెన్నూర్‌లో విప్ బాల్క సుమన్ ప్రచారం చేస్తూనే.. సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.



మందమర్రి : బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయకేతనం చూపుతున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్



తాండూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు బానయ్య, దత్తాత్రేయరావు



రెబ్బెన : ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



కాగజ్‌నగర్ పట్టణంలో ప్రచారం చేస్తున్న కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, చైర్మన్, కౌన్సిలర్లు



చెన్నూర్‌లో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న శ్రేణులు